క్లుప్తంగా

ఫుట్‌బాల్ శిక్షణకు ఎంపిక



వెంకటసాయిని సత్కరిస్తున్న స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి విమల

నల్లగొండ టూటౌన్: ఆస్ట్రియా దేశంలో జరిగే ఫుట్‌బాల్ ప్రత్యేక శిక్షణ శిబిరానికి నల్లగొండలోని ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన రాచూరి వెంకటసాయి ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 30 మంది ప్రతిభావంతులైన ఫుట్‌బాల్ ఆటగాళ్లను ఎంపిక చేసి ఆస్ట్రియా దేశంలో నిర్వహించే శిక్షణ శిబిరానికి పంపుతున్నారని తెలిపారు. మన రాష్ట్రం నుంచి వెంకటసాయి మాత్రమే ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటసాయిని స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి డి.విమల అభినందించారు. కార్యక్రమంలో చండూర్ గురుకుల ఫుట్‌బాల్ అకాడమీ కోచ్ లింగయ్య నాయక్, మాలోత్ శ్రీనివాస్, గణేశ్, లక్ష్మీ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నల్లగొండ: పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆమంచి రాజలింగం, మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి శ్రవణ్‌కుమార్, గాదె శంకర్‌రెడ్డి, నందికొండ శ్రీనివాస్, సట్టు నాగయ్య, అయితరాజు మోహన్ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

మర్రిగూడ : మండల పరిధిలోని అజ్జిలాపురం గ్రామ శివారులోగల శ్రీ బుగ్గ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏడుదొడ్ల వెంకట్‌రెడ్డి, జయమ్మ, యాస అమరేందర్‌రెడ్డి, రామిడి వెంకటరమణారెడ్డి, సత్తిరెడ్డి, లాలునాయక్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కనగల్: వ్యాపారులు విధిగా తమ షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌ఐ పి.విష్ణుమూర్తి కోరారు. బుధవారం స్థానిక వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సర్వరాజ్ ఖాన్, రైటర్ సురేష్, పీసీలు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ



పంచాంగం ఆవిష్కరిస్తున్న వైదిక బ్రాహ్మణ సంఘం నాయకులు

రామగిరి (నల్లగొండ): తెలంగాణ దేవాలయ మతైక అర్చక, దూప, దీప నైవేద్య ఉద్యోగ, వైదిక బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండలో బుధవారం నూతన పంచాంగం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోతులపాటి రామలింగేశ్వర శర్మ, దౌలతాబాద్ వాసుదేవ శర్మ, లక్ష్మీనర్సింహశర్మ, వెంకటరమణశాస్త్రి, నాగోజు మల్లాచారి, రాంబాబు శర్మ, నర్సింహమూర్తి, శివప్రసాద్ శర్మ, హరీష్ శర్మ, శ్రీకాంత్ శర్మ, రాకేష్ శర్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు కాగా పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ప్రారంభించారు. అదేవిధంగా నూతనంగా వేసిన మంచి నీటి బోరుకు మోటార్‌ను సైదులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మందుల బీరప్ప, గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, మందుల సైదులు, చిలకరాజు నర్సింహ, పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని ఎలికట్టె, గుమ్మళ్ల బావి, వనిపాకల గ్రామాల్లో సుమారు రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌పీ.జయలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించొద్దు

గట్టుప్పల్ : వేసవిలో ప్రజలకు మంచినీటి సరఫరాపై నిర్లక్ష్యం వహించొద్దని గట్టుప్పల్ మండల ప్రత్యేక అధికారి వీరప్ప అధికారులకు సూచించారు. గట్టుప్పల్ ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.. తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీఓ పద్మ, ఏపీఓ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సరే.. వైద్యులు ఎక్కడ !

- ఏడాదిన్నరగా సెలవులో వెలిమినేడు యునాని వైద్యశాల డాక్టర్
- ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయని ఉన్నతాధికారులు
- వైద్యం అందక రోగుల ఇబ్బందులు



వెలిమినేడు పీహెచ్‌సీలో కిటికీ వద్ద ఏర్పాటు చేసిన యునాని వైద్యశాల బోర్డు



వెలిమినేడు పీహెచ్‌సీలో యునాని వైద్యాశాలకు కేటాయించిన గది

చిట్యాల: ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని అరుదైన వైద్యానికి పెట్టింది పేరు యునాని వైద్యం. అలాంటి ఆస్పత్రి ఉన్నప్పటికీ ఆ ఆస్పత్రిలో వైద్యం అందించేందుకు వైద్యసిబ్బంది అందుబాటులో ఉండడం లేదు. విధులకు హాజరు కావాల్సిన డాక్టర్ ఏళ్ల తరబడి సెలవులు పెడుతూ వస్తున్నారు. దీంతో ప్రజలకు యునాని వైద్య సేవలు అందకుండా పోతున్నాయి. ఆస్పత్రి నిర్వహణ పట్ల ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఇదీ చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ గదిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ యునాని వైద్యశాల పరిస్థితి.

ఫార్మసిస్టే అన్నీ..

చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రిలోని ఓ చిన్న ఇరుకు గదిలో ప్రభుత్వ యునాని వైద్యశాల నిర్వహిస్తున్నారు. ఈ ఆస్పత్రికి వైద్యాధికారి, ఫార్మసిస్ట్, కాంట్రాక్టు బేస్‌లో పనిచేస్తున్న అటెండర్ పోస్టులు మంజూరై ఉన్నాయి. యునాని వైద్యాధికారి ఏడాదిన్నర కాలంగా పలు కారణాలతో సెలవులో ఉంది. దీంతో ఫార్మసిస్ట్ అన్నీ తానై విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో వైద్యుడికి కేటాయించిన గదిని పీహెచ్‌సీ వారు కంప్యూటర్ రూంగా వాడుకుంటున్నారు. ఫార్మసిస్ట్ మాత్రం పీహెచ్‌సీ ఫార్మసిస్ట్ గదిలో ఉండి సేవలు అందిస్తున్నారు. దీంతో కొన్నేళ్లుగా యునాని వైద్య సేవలు ప్రజలకు అందడం లేదు. యునాని వైద్యశాల ఉన్నప్పటికీ సరైన నిర్వహణ లేకపోయినా సంబంధిత శాఖ అధికారులుగానీ, ప్రజాప్రతినిధులు గానీ పర్యవేక్షణ చేయడం లేదు. యునాని వైద్యశాలకు ప్రభుత్వం వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలకు మాత్రం సరైన వైద్య సేవలు అందడం లేదు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వెలిమినేడు యునాని వైద్యశాలకు సరిపడా వైద్య సిబ్బందిని కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

వైద్యసేవలు అందడం లేదు



వెలిమినేడు గ్రామంలోని పీహెచ్‌సీలో యునాని వైద్యశాల ఉన్నప్పటికీ తగిన వైద్య సేవలు అందడం లేదు. డాక్టర్ విధుల్లో లేకపోవడంతో రోగులకు నాణ్యమైన వైద్యం అందడం లేదు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకుని పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా, మందులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

–పంది నరేష్, వెలిమినేడు

తహసీల్దార్ కార్యాలయంలో విచారణ



విచారణ జరుపుతున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం రెవెన్యూ పరిధిలో 729 సర్వే నెంబరులో మొత్తం 9.14 ఎకరాలు భూమి ఉంది. అందులో వంగూరి సైదమ్మ వద్ద ముప్పిడి చంద్రకళ అనే మహిళ 1.06 గుంటల భూమిని కొనుగులు చేసింది. అయితే ఈ సర్వే నంబరులో మహ్మద్ యూసుఫుద్దీన్ కుమారులు ఫక్రుద్దీన్, మొయినోద్దీన్ తమ వారసత్వ భూమి అని ఇటీవల దరఖాస్తులు చేసుకోగా వారికి పాసు బుక్ మంజూరు చేశారు. దీంతో బాధితురాలు ముప్పిడి చంద్రకళ నార్కట్‌పల్లి తహసీల్దారుతోపాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి నార్కట్‌పల్లి తహసీల్దారు కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో ముప్పిడి చంద్రకళ పట్టా కలిగి ఉండడంతోపాటుగా కబ్జాలో ఉందని నిర్ధారణ అయింది. దీంతో పూర్తి సమాచారం లేకుండా ఏ విధంగా పట్టా మంజూరు చేస్తారని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిపై ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని ఆర్డీఓ పేర్కొన్నారు. ఈ విచారణలో తహసీల్దారు వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ తహసీల్దారు రామకృష్ణ, ఆర్‌ఐలు తరుణ్, భవాని, సీనియర్ అసిస్టెంట్ విజయారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శివ తదితరులున్నారు.

మాజీ ఎంపీ ధర్మభిక్షంకు ఘన నివాళి



నల్లగొండ టౌన్: ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్యాల: గుండ్రాంపల్లిలో ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం ఆశయ సాధనకు ఉద్యమించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా మగ్దూం భవన్‌లో ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పబ్బు వీరస్వామి, గాదెపాక రమేష్, బి. లెనిన్, ఎం.ముత్యాలు, కె.ఎస్.రెడ్డి, వీరన్న, అక్కలయ్య, రామకోటి, సుజాత, కౌసల్య, విజయ, యాదమ్మ పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాల్లో మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ మండల కార్యదర్శి ఎం.డి.అక్బర్, గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్, చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాల కార్యదర్శులు ఎస్‌కె.షరీఫ్, జిల్లా సత్యం, కేతరాజు అంజయ్య, గోపగోని శేఖర్, బొడిగె బక్కశెట్టి, పానుగుళ్ల శివ, సీమ అంజయ్య, వెంకటేశం, సత్తయ్య, పాపయ్య, శంకర్, యాదయ్య, శ్రీను, అంజయ్య, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గట్టుప్పల్ (చండూరు) : మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ చౌరస్తాలో ధర్మభిక్షం విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, దోటి వెంకన్న, మాజీ జెడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మి, జంగయ్య, భిక్షమయ్య, నరసింహ, శంకరయ్య గౌడ్, నగేష్, లింగస్వామి, జగన్, శ్రీశైలం గౌడ్, శివలింగం, హమీద్, సాయికుమార్ పాల్గొన్నారు.

మునుగోడు: బొమ్మగోని ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా మునుగోడులోని ధర్మభిక్షం విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్ ,సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, గౌడ సంఘం నాయకులు మారగోని అంజయ్య గౌడ్, మాదగోని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్, పోలగోని సైదులు గౌడ్, గోపగోని పాపయ్య, నకరకంటి యాదయ్య, స్వామి పాల్గొన్నారు.

మర్రిగూడ : ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్‌గౌడ్, అల్వాల్ నరసింహ, వల్లపు కేశవ్‌గౌడ్, కర్నాటి శేఖర్, కర్నాటి అంజయ్య, శ్రీకాంత్, సీపీఐ నాయకులు కొండ్రెడ్డి గిరి, జక్కల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : ధర్మభిక్షం వర్ధంతిని గట్టుప్పల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగాని రాఘవేందర్, మాదగాని సత్తయ్య, పెద్దగాని యాదయ్య, సత్తయ్య, పెద్దగాని నరేందర్, శివరాం, మాదగాని వెంకటేశం , యాదయ్య, నాగరాజు, మామిడాల శ్రీను, గణేశ్, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న చండూరు తహసీల్దారు దశరథ

గట్టుప్పల్ : చండూరు మండలం, పట్టణ పరిధిలోని 52 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను తహసీల్దార్ దశరథ నాయక్ బుధవారం చండూరులో అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోల వెంకట్‌రెడ్డి, దోటి సుజాత వెంకటేష్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బొమ్మరబోయిన సైదులు, భూతరాజు ఆంజనేయులు, యాదయ్య, రామ్మూర్తి, సీపీఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్, భూతరాజు దశరథ, లక్ష్మణ్, రాజు, మైపాల్ రెడ్డి, వెంకటేశం, కన్నెబోయిన నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 47 మందికి మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను బుధవారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, జమ్ముల వెంకటేష్, పాక నగేష్, ఐతపాక జంగయ్య, వెంకటంపేట బాలయ్య, రావుల రాములు, భారతమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.

'అదనపు చార్జీలు వసూలు చేస్తే డీలర్‌షిప్ రద్దు'

చిట్యాల: గ్యాస్ ఏజెన్సీల డీలర్లు గ్యాస్ సిలిండర్‌ల రవాణాకు గృహ వినియోగదారుల వద్ద అదనపు చార్జీలు వసూలు చేస్తే డీలర్‌షిప్ రద్దు చేస్తామని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఎం.రఘునందన్ బుధవారం హెచ్చరించారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బొమ్మగాని రమేష్ బుక్ చేసుకున్న గ్యాస్ సిలిండర్‌కు రూ.858 వసూలు చేయాల్సి ఉండగా రూ.958 వసూలు చేశారు. కాగా అదనపు చార్జీల వసూలుపై రమేష్ చిట్యాలలోని బాలాజీ గ్యాస్ ఏజెన్సీ ఉద్యోగి మహేందర్‌రెడ్డితో మొబైల్ ఫోన్‌లో మాట్లాడిన సంభాషణ మంగళవారం వైరల్‌గా మారింది. ఈ విషయమై బుధవారం ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రఘునందన్ స్పందించారు. గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులకు అదనంగా చార్జీలు వసూలు చేస్తే డీలర్‌షిప్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నల్లగొండ టౌన్: బీసీల రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ వెంటనే జీఓ విడుదల చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకుడు, ఓయూ జేఏసీ చైర్మన్ ఎనుగంటి రాజు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నల్లగొండలోని యాదవ భవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరితదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

రామగిరి (నల్లగొండ): ఏపీలోని రాజమండ్రి జిల్లా కొవ్వూరు సమీపంలో పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేసిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని నలగొండ యునైటెడ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ నాయకుడు టిఎస్ క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని క్లాక్ టవర్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రేకల భద్రాద్రి, పసల శౌరయ్య, బి. ప్రవీణ్ కుమార్, మోజెస్, జాకబ్, బి ప్రదీప్ సామ్యూల్, ఆశీర్వాదం , అభిషేక్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



కేతేపల్లి : వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి: ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, కోట లింగయ్య, శ్రీను, చొగోని నాగయ్య, అల్లి ప్రభాకర్, వంగూరి వెంకన్న, సుంకరి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : ప్రజా సమస్యలను విస్మరించిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం గట్టుప్పల్ తహసీల్దారు కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నర్సింహ, అచ్చిన శ్రీనివాస్, విశ్వనాథం ఉన్నారు.

శాలిగౌరారం: అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ యాదగిరికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మక్క బుచ్చిరాములు, సిరుపంగి రాములు, కల్లూరి లింగయ్య, సైదుల శ్రీను, బల్లెం వెంకటయ్య, ముత్తయ్య, కిరణ్, కుమార్, లింగమల్లు, అంజి, పెరుమాండ్ల శ్రీను పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ఎజెండా



మాట్లాడుతున్న విరహత్ అలీ

గట్టుప్పల్ (చండూరు) : జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు కే.విరహత్ అలీ అన్నారు. బుధవారం చండూరులో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులకు ఆరోగ్య రక్షణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్‌రెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు యం.యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

కట్టంగూర్ : పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మునుకుంట్ల గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, ఉన్నారు.

దివ్యాంగుల వినూత్న నిరసన

మునుగోడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపిస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మునుగోడు మండలంలో దివ్యాంగులు కొబ్బరి పీచూ తింటూ వినూత్నం నిరసన తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం కొరటికల్ గ్రామంలో మండలంలోని దివ్యాంగులు సమావేశమై భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ పెంచడంతోపాటు ఇతర సౌకర్యాలకు నిధులు కేటాయించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొల్లూరి ఈదయ్య బాబు, గుడిపల్లి సుమలత, చిన్నపాక మత్స్యగిరి, వంటిపాక ముత్తమ్మ, నరేందర్, ఆకార పు వెంకన్న, కారింగు రేణుక, బొమ్మరగోని శ్రీకాంత్, రొమ్ముల ప్రవీణ్ పాల్గొన్నారు.



కొబ్బరి పీచు తింటూ నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

'ఎమ్మెల్యే అనుచరులపై ఆరోపణలు తగవు'

నకిరేకల్ : పేపర్ లీకేజీలో ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు ఉన్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించడం సరైంది కాదని టీ పీసీసీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని, నిష్పక్షపాతంగా కేసు విచారణ జరుపుతున్నామని స్వయంగా పోలీస్ శాఖ వారే ప్రకటించారని వారు అన్నారు. ఎమ్మెల్యే వీరేశంపై ఆరోపణలు చేస్తే ఉరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, నాయకులు లింగాల వెంకన్న, గాదగోని కొండయ్య, కొండ వెంకన్న, నకిరేకంటి నరేందర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఉగ్గిడి శ్రీనివాస్, పోతుల రవి, గర్శకోటి సైదులు, బానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఒంటరిగా తిరిగే వ్యక్తులే టార్గెట్

- బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్



నిందితులను చూపుతున్న పోలీసులు

నల్లగొండ: అర్ధరాత్రి ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులను టార్గెట్ చేసుకుని వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు వ్యక్తులను నల్లగొండ టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. టూటౌన్ సీఐ ఎస్. రాఘవరావు తెలిపిన వివరాల ప్రకారం.. నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి అర్ధరాత్రి వేళ ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులను బెదిరించి వారిపై దాడి చేసి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ క్రమంలో పక్కా సమాచారం మేరకు నల్లగొండ పట్టణంలోని రామగిరి కనకదుర్గమ్మ ఆలయం వీధిలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న తుడుము ధనుంజయ్‌ను అరెస్ట్ చేయగా నేరం అంగీకరించినట్లు సీఐ తెలిపారు. ధనుంజయ్ ఇచ్చిన సమాచారం మేరకు మునగ వంశీ, పెద్ది శివప్రసాద్, గజ్జిసాయి శ్రీకాంత్ అనే ముగ్గురిని కూడా అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.600 నగదు, 2 బైక్‌లు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. సీఐ ఎస్. రాఘవరావు, ఎస్‌ఐ వై. సైదులు, సిబ్బంది లావూరి బాలకోటి, సాగర్ల శంకర్‌ను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

తిప్పర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని సివిల్ సప్లయ్ డీఎం హరీష్ ఆదేశించారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఓ పాత్యానాయక్‌తో కలిసి ఆయన సందర్శించారు. ధాన్యం రాశులను పరిశీలించారు. రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఆస్పత్రి పనుల పరిశీలన

నకిరేకల్ : పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల వైద్యశాల భవనం పనులను బుధవారం నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య పరిశీలించారు. వారి వెంట కౌన్సిలర్లు గాజుల సుకన్య, లక్ష్మీవెంకన్న, సునీల్, మట్టిపల్లి కవిత, చౌగోని అఖిల లక్ష్మీనారాయణ, ఉన్నారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

చిట్యాల: పట్టణంలోని పీహెచ్‌సీని బుధవారం డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రికార్డులు, రిజిస్టర్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సత్యనరేష్, సీహెచ్‌ఓ నర్సింహారావు, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కేసును ఉపసంహరించుకోవాలి



నకిరేకల్ : మాట్లాడుతున్న నలగాటి ప్రసన్నరాజ్

నకిరేకల్ : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన కేసులను తక్షణమే కేసులను ఉపసంహరించుకోవాలని బీఆర్‌ఎస్ నేత నలగాటి ప్రసన్నరాజ్ డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ లీకేజీపై ఎక్స్‌లో ఫార్వర్డ్ చేశారని ఆరోపిస్తూ కేటీఆర్‌పై స్థానిక కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో చల్ల కృష్ణారెడ్డి, యల్లపు రెడ్డి సైదిరెడ్డి, నూక సైదులు, ఏడుకొండలు, చెరుకు వెంకటాద్రి, గుండాల మల్లేష్‌గౌడ్, బొడ్డు వెంకన్న, శ్రీకాకోళ్ల మిధున్, చింతమళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నోముల క్రాంతికుమార్, పాక రవి, మాచర్ల సుధీర్, విజయ్, సాయి, రమేష్, ఉదయ్, నవీన్, శంకర్, సైదులు, రాజు, శివకుమార్ పాల్గొన్నారు.

మొరాయించిన సర్వర్ .. పేరుకుపోయిన ధ్రువపత్రాలు

శాలిగౌరారం: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అదేవిధంగా రైతులకు వ్యవసాయ పరికరాలను 50 శాతం రాయితీపై అందించేందుకు యాంత్రీకరణ పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది. దీంతో అర్హులైన యువతీయువకులు, రైతులు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నారు. కానీ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించిన సర్వర్ మొరాయిస్తుండడంతో కుల, ఆదాయ, ఇతర ధృవీకరణ పత్రాలు జారీ కావడంలేదు. దీంతో దరఖాస్తుదారులు తహసీల్దార్ కార్యాలయం, మీసేవ కేంద్రాల వద్ద పడిగాపులుగాస్తున్నారు. ఈ విషయమై కార్యాలయ సిబ్బందిని వివరణ కోరగా రోజుకు 300కు పైగా ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, సర్వర్ పనిచేయకపోవడంతో రోజుకు 20 నుంచి 30 ధృవీకరణ పత్రాలు కూడా జారీ కావడంలేదన్నారు. రాత్రి 9 గంటల వరకు కార్యాలయంలో ఉండి ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు శ్రమిస్తున్నామన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని సర్వర్ సక్రమంగా పనిచేసేలా చూడాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.